విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహన్ రావు, చందా నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వర రావు, నాయకులు పేరేచర్ల శ్రీనివాసరావు, కేవీ రమణ, వెంకట్రావు, వీరయ్య, వీరేంద్ర ప్రసాద్, బి.కృష్ణ కిషోర్, విజయ ప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: మండల ప్రజాపరిషత్ కార్యాలయలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ షహెలా నర్గీస్ పాల్గొని కేక్ కట్ చేసి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరి సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు షేక్. సలీమ్, బేతపూడి ఎంపీటీసీ షేక్ ఖాశీం షహీద్, ఎంపీడీవో దాసరి అనురాధ, ఎవో రవికుమార్, పి.ఆర్. ఎఇ పెరికల జోజీప్ప, ఇవోపిఆర్డి ఎం.ఎస్.ఎల్. కుమారి, సీనియర్ అసిస్టెంట్ రాజబాబు, కార్యదర్సులు, వైకాపా నాయకుడు వైద్యుడు సుభానీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు గోలి నాగ కుమార్, కుర్రా పున్నారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కూర్మాల దుర్గాప్రసాద్, కార్యదర్శి రేమినిశెట్టి హనుమంతరావు, నాయకులు గోలి సాంబశివరావు, చిలకా కార్తీక్, గండికోట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యం : ఎన్నో ఆశలతో.. ఎన్నో ఆశయాలతో ప్రారంభమైన కొత్త ఆంగ్ల సంవత్సరం పెదకూరపాడు నియోజకవర్గానికి అభివృద్ధి నామ సంవ త్సరం కావాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆకాంక్షిం చారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత మూడేళ్లుగా పెదకూరపాడు నియోజకవర్గం ఊహించిన దీని కంటే ఎక్కువే అభివృద్ధి చెందిందన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ నలుమూలల రోడ్లు బాగుపడ్డాయన్నారు. సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణతో కలిసి పలువురు సీఐలు, ఎస్సైలు, ఆర్డీవో రాజకుమారి, ఎమ్మార్వోలు, ఎండీ వోలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు : కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలికి సన్మానం చేసి ఆయన చేతులమీదుగా కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్దం పాల్, చినపోల్ రెడ్డి, సయ్యద్ సుభాని, సయ్యద్ జాని, రహంతుల్లా, మల్లవరపు చిన్న, మల్లెల మోషే, రత్తయ్య, కరీమ్, రెహమాన్, ఇస్మాయిల్, లీగల్ సెల్ చైర్మన్ సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి : పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర యాదవ్, గుంటూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ, గుంటూరు పార్లమెంటు బీసీ సెల్ అధికార ప్రతినిధి ఢిల్లీ రామారావు, మండవ గోపాలరావు, బీసీ సెల్ నాయకులు పట్టణ కంచర్ల శివప్రసాద్‌రావు, టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కేటీవీ ప్రసాద్, గోలి శౌరి, బెజ్జం కుమార్, దర్శి హరికృష్ణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు అన్నం కుసుమ, మాళవిక, పద్మ, అడపా నరేష్, ఎస్కే చాంద్ భాషా, సైకిల్ షాప్ బాబు పాల్గొన్నారు. అనంతరం వల్లభనేని వెంకటరావు నులకపేట అన్న క్యాంటీన్ వద్ద కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల కాలుకు శస్త్రచికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న అద్దంకి మురళిని దేశం నేతల మహిళలు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

తెనాలి : పట్టణ, పరిసర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే శివకుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయడం వలన పార్టీ బలోపేతమౌతుందన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయం, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, జనసేన పార్టీ కార్యాలయాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఎస్టీయూ తెనాలి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ప్రజా సంఘాల కార్మిక కర్షకులు తమ నాయకులను శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : నవరత్నాల హామీలన్నీ సంక్షేమం పేరుతో ప్రతి ఇంటికి చేరుతున్నాయని పార్టీలకతీతంగా, కులమతాల కతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్ పయనిస్తుందని పెదకూరపాడు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షేక్ షరీఫ్ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా నూతనంగా ఫించన్‌దారులకు రూ.250లు పెంపుపై హర్షం వ్యక్తం పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మీరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.1000 పింఛన్ ఇస్తే నేడు వైసీపీ రూ.2000తో ప్రారంభించి ప్రతి సంవత్సరం రూ.250లు పెంచుకుంటూ రూ.3 వేలు అందించే విధంగా హామీ ఇచ్చి ప్రతి లబ్ధిదారునికి వలంటీర్ల ద్వారా ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. కన్వీనర్ షరీఫ్ మాట్లాడుతూ పెదకూరపాడు అభివృద్ధి చెందిందంటే ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హయాంలోనేనని గత ప్రభుత్వం మాయ చేసి మారేడుగా చేశారని, షాదీ ఖానా కట్టించింది వైఎస్సార్ హయాంలోనే అని అన్నారు. ఆనాడు ఎంపీ నిధులతో షాదిఖానా నిర్మాణం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే దత్తత గ్రామాన్ని అపురూపంగా రూపుదిద్ది చక్కని తారు రోడ్డు వేసి కన్నెగండ్ల ప్రజలకు ఎంతో మేలు చేసిన ఘనత నంబూరు శంకర్రావుకు దక్కుతుందన్నారు. పెదకూరపాడులో రూ.8.50 కోట్లతో హాస్పటల్ నూతన నిర్మాణ పనులు చేపట్టి త్వరలో ప్రారంభించనున్నారని తెలిపారు. రఫీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జెండావిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకానిలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బొట్లు శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడుకొనుటకు కార్మికులందరూ నడుం బిగించాలని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పిలుపునిచ్చారు. కార్మికులు ఆరుగాలం కష్టపడి పనిచేస్తే వచ్చే సెస్ డబ్బులు ద్వారా సంక్షేమ బోర్డును ప్రభుత్వం నడుపుతూ ఉండేదని, ఆ సెస్ ద్వారా వచ్చిన డబ్బులు రూ.1200 కోట్లు ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ పేరుతో జీవో నెంబర్ 17 ద్వారా వాడుకొని భవన నిర్మాణ సంక్షేమ బోర్డును అలసత్వం చేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా 32 వేల క్లైములు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న రూ.1200 కోట్లు బోర్డులో జమ చేసి కార్మికులకు సంబంధించిన క్లైములకు నిధులు వెంటనే రిలీజ్ చేసి సంక్షేమ బోర్డును గాడిలో పెట్టి ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఒగ్గు కోటేశ్వర రావు, దానబోయిన సాంబశివరావు, సహాయ కార్య దర్శి కట్టెబోయిన శ్రీనివాసరావు, ఉమామహేశ్వర రావు, షకీల్, మునగా కోటేశ్వరరావు, ఆర్ధల అంక బాబు, బావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సరైన ప్రత్యామ్నాయం ఉంటే మోదీని ఢీకొట్టడం సాధ్యమే: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్థిరపడిందనే భావన అందరిలో వచ్చిందని, అయితే సరైన ప్రత్యామ్నాయం ఉంటే మోడీని ఢీకొట్టడం సాధ్యమేనని పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు నిరూపించాయని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో '2022 సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, బహిరంగా అసమ్మతి వెలిబుచ్చినవారి పౌర స్వేచ్ఛలను, ప్రజాస్వామిక హక్కులను కాలరాసిన సంవత్సరంగా 2022 మిగిలిపోయిందన్నారు. హిందూత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని, మైనార్టీలపై దాడులు, మహిళలపై హింస పెరిగిందని తెలి పారు. ఫెడరల్ వ్యవస్థకు మంగళం పలికే విధానాలు అమలవుతున్నాయన్నారు. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడలేదని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పారిశ్రామిక ప్రతిష్టంభన ఆదాయం, సంపదల్లో పెరుగుతున్న అసమానతలు ఈ ఏడాదిలో స్పష్టమైన అంశాలుగా దేశ ప్రజలముందుకొచ్చాయన్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేసిందని, అమెరికా ఆధిపత్య ధోరణే ఈ యుద్ధానికి కారణమన్నారు.

చంద్రబాబును కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని టీడీపీ సెంట్రల్ పార్టీ ఆఫీసులో ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నృసింహుని సన్నిధిలో మంత్రి రోజా

విశాలాంధ్ర-మంగళగిరి : లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చక స్వాములు మంత్రి రోజాకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కార్య నిర్వాహక అధికారి రాంకోటి రెడ్డి రోజాకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు జ్ఞాపికను అందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరం, నృసింహుని ముక్కోటి ఏర్పాట్లు జరుగుతున్న క్రమంలో శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చామని తెలిపారు. మంగళగిరిని భవిష్యత్తులో మంచి పర్యాటక కేంద్రంగా సిద్ధం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో ఉదయం 6 గంటలకే సచివాలయ కన్వీనర్లు, వార్డు వలంటీర్లు, వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పండగ వాతావరణంలో సామాజిక పెన్షన్లు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారు. ఈ సామాజిక పెన్షన్ కార్యక్రమంలో స్థానిక 23వ వార్డు లోధరన్ చర్చి దగ్గర మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్.రాధ పాల్గొని లబ్దిదారులకు తన చేతుల మీదుగా పెరిగిన పెన్షన్‌ను అవ్వ-తాతలకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గేరా కుమారి, వైసీపీ నాయకులు రంగారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమకు పథకాలు రూపొందించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : రసాయనాలు కలపని స్వచ్ఛమైన పాలు గ్రామాల్లో మాత్రమే లభిస్తున్నాయని ఒకప్పుడు రైతు స్వావలంబనకు బాసటగా నిలిచిన పాడి పరిశ్రమ నేడు గుదిబండలా తయారయ్యిందని పొన్నూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధి కసుకర్రు గ్రామంలోని సంఘం డెయిరీ పాల సేకరణ కేంద్రంలో పాడి రైతులకు ప్రోత్సాహ బహుమతులు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాడి పరిశ్రమకు ఉతానిచ్చేలా ప్రభుత్వాలు పథకాలు రూపొందించాలని జక్కా కోరారు. గ్రామంలోని సంగం డెయిరీ పాల సేకరణాకేంద్రం అధ్యక్షులు జక్కా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్లెస్ మినిస్ట్రీస్ పాస్టర్ కొంగల మైకేల్ హాజరై ప్రోత్సాహకాలు రాగి క్యాన్లు, కాలామానీలను రైతులకు అందజేశారు. కాకుమాను ఉమా, వడ్రాణం పిచ్చయ్య, గుమ్మడి దీనబాబు, చలికొండ రవిబాబు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల కేంద్రమైన ఫిరంగిపురంలో కొండవీడు రోడ్‌లో గల కంద్రిక అనాధ వృద్ధాశ్రమంలో ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. శాంతపేటకు చెందిన విజయవాడ లయోల కాలేజీలో అధ్య పకులు రుద్రుపాటి ఆనంద్ బాబు, ఆర్మీలో ఉద్యోగి తలకోల నాగేంద్రం వారి కుటుంబ సభ్యులతో కలిసి దిక్కులేని అనాధులను, ఆకలితో బాధపడుతున్న వారిని ఆదరించాలని ఉదార స్వభావంతో వృద్ధాశ్రమంలో రూ.7 ఖర్చుతో కూడిన నిత్యావసర సరుకులను అందజేసి ఆదర్శంగా నిలిచారు. సమాజంలో ఆకలి బాధలతో నలిగిపోతున్న వారికి తగిన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యతన్నారు.

అందరికీ మంచి జరగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రెంటచింతల : నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని పల్నాడు జిల్లా అధ్యక్షుడు, పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యులు మోర్తల ఉమమహేశ్వరరెడ్డి తయారు చేయించిన 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పీఆర్కే, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు ఆవిష్కరించారు. యేరువ ప్రతాపరెడ్డి, బుడ్డపైదానాయక్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముస్తఫాకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో పలువురు వైసీపీ నాయకులు, ప్రభుత్వాధికారులు, కార్పొరేటర్లు పుష్పగుచ్ఛాలు, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పెరిగిన పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే

వైసీపీ ప్రభుత్వంలో వృద్ధాప్య, వితంతు పింఛనుదారులకు రూ.250 పెరిగిన దృష్ట్యా ఆదివారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముస్తఫా 1వ డివిజన్ కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆ డివిజన్‌లోని నవభారత్‌నగర్ కాలనీలో పింఛనుదారులకు రూ.2750లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

మురుగుడుకు ప్రముఖుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఎమ్మెల్సీ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావును నగర ప్రముఖులు, అధికారులు, వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం మురుగుడు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావడం చాలా శుభసూచకం అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకర రఘుపతిరావు, వివిధ రంగాల ప్రముఖులు బల్లా శ్రీనివాసరావు, సుంకర చరణ్, కదం రాంబాబు, సుంకర బాబు, దామర్ల కుబేరస్వామి, ఈపూరి ఆదాం, కట్టెపోగు ఉదయ భాస్కర్, కొదమల కుమార్, గోవర్ధన్ తదితరులు మురుగుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నవ్వుతూ నవ్విస్తూ ఉంటే జబ్బులు దూరం..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోజూ కొంతసేపైనా నవ్వుతూ, నవ్విస్తూ ఉండే వారికి అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులులాంటివి రావని అనేక పరిశోధనలలో వెల్లడైందని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వీవీ రామ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నవ్వుతూ అనారోగ్యాన్ని పారద్రోలుదాం'అనే అంశంపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా అందరికీ అర్థమయ్యేది నవ్వు ఒక్కటేనని, ఆ నవ్వును విస్తృతం చేయటానికి లాఫ్టర్ యోగా, లాఫ్టర్ థెరపీలు ప్రచారంలోకి వచ్చినట్లు తెలిపారు. లాఫ్టర్ యోగా చేసేవాళ్లల్లో స్ట్రెస్ తగ్గటం, మానసిక సమస్యలు, షుగర్, బీపీలు కంట్రోలు కావటం జరుగుతుందని చెప్పారు. నవ్వటం వలన మనలో ఎండార్ఫిన్స్ రిలీజ్ అయి నొప్పిని, బాధను తగ్గిస్తాయని, ఆ లాఫ్టర్ యోగా వల్ల కాన్సర్ పేషంట్లకు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందని డాక్టర్ రామ్ కుమార్ వివరించారు. అందరూ నవ్వుతూ ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందాలని కోరారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్‌కుమార్ అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించి పురస్కారాలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

బీసీ యువజన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గం ఆధ్వర్యంలో నియోజకవర్గ బీసీ కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎర్రబాలెం గ్రామంలో మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ ఎర్రబాలెం ఇండస్ట్రీలు ఏరియాలో యువజన కార్యాలయమును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, గుంటూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం నాగబాబు, వాకా మాధవరావు, తిరువీధుల కిరణ్, ఉడత శ్రీనివాస్, పొట్లూరి బెనర్జీ, నల్లమోతుల లక్ష్మయ్య, సుబ్బారావు, మహిళా విభాగ నాయకులు కాగితాల స్వాతి గౌడ్, కాటూరి పావని, గండికోట పద్మావతి, ఆకురాతి శివ నాగ కుమారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నుంచి ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల సెక్టార్‌లలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ మరియు సహాయకురాలి ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపివో ప్రసూన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిరంగిపురం ఐసిడియస్ కార్యాలయంలో జరిగిన న్యూయర్ వేడుకలు అనంతరం సిడిపివో ఉద్యోగాల ప్రకటన వెల్లడించారు. ఫిరంగిపురం 16వార్డుకు అంగన్ వాడీ కార్యకర్త ఒ.సి. మేడికొండూరు మండలం భీమనేని వారి పాలానికి అంగన్ వాడీ కార్యకర్త ఒ.సి. సిరిపురం కమ్యూనిటీ స్కూల్‌లో అంగన్‌వాడీ హెల్పర్ పోష్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపివో కోరారు. 31-12-2022 నుంచి 6-1-2023 వతేది సాయంత్రం 5గం.ల లోపు ఫిరంగిపురం సిడిపివో కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలని చెప్పారు.

ఎమ్మెల్సీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇది జగనన్న నవశకమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరి, ఉండవల్లి శ్రీదేవి కీర్తించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తు న్నారని, దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నాడు-నేడు పథకాన్ని అమలు చేయాలని స్వయంగా ప్రధాని సూచించడమే తమ ప్రభుత్వ ఉత్తమ పనితీరుకు నిదర్శనమని తెలిపారు.

నూతన సంవత్సరం రోజే పింఛన్ల పండుగ

నూతన సంవత్సరం రోజు తెల్లవారుజాము నుంచే రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగ మొదలైందని శాసనమండలి సభ్యులు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 32వ డివిజన్‌లో కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.

నవరత్నాల లోగో ఆవిష్కరణ..

ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో హైదర్ అలీ, అల్తాఫ్ బాషా ఆధ్వర్యంలో ఢిల్లీ కార్మికులు టైల్స్‌పై ప్రత్యేకంగా ప్రింట్ చేసిన నవరత్నాల లోగో లేళ్ళ అప్పిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మదిలోంచి ఉద్భవించిన నవరత్నాలు రాష్ట్రానికి సరికొత్త దశ-దిశ నిర్దేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మండపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, పార్టీ నేతలు బందా రవీంద్రనాథ్, ఆతుకూరి ఆంజనేయులు, అంగడి శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

మాస్కులు ధరించి సురక్షితంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో జాతీయ పార్టీ కార్యాలయంలో పార్టీ కుటుంబ సభ్యులకు ఆదివారం ఎమ్మెల్సీ అశోక్ బాబు చేతుల మీదుగా మాస్కులు పంపిణీ చేశారు. కరోనా విజృంభిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి సురక్షితంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో డేగల ప్రభాకర్ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గతంలో కూడా కరోనా సమయంలో లక్షల రూపాయలు విలువ చేసే మాస్కులు, శానిటైజర్లు పేద ప్రజలకు అందించడం హర్షణీయమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభాకర్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు హసన్ భాష, కనకాచారి, పరుచూరి కృష్ణ, శ్రీకాంత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిని పి.శైలజను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పేరేచర్ల శ్రీనివాసరావు, నాయకులు కేవీ రమణ, వీరయ్య, వెంకట్రావు, కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎస్టీయూ నాయకులు

ఎస్టీయూ గుంటూరు జిల్లా నాయకులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాను వారి స్వగృహంలో ఆదివారం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహనరావు, చందా నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, నాయకులు పేరేచర్ల శ్రీనివాసరావు, కేవీ రమణ, వీరేంద్ర ప్రసాద్, బి.కృష్ణ కిషోర్, వెంకట్రావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులను కలిసిన ఏపీఎన్జీఓ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : నూతన సంవత్సరం సందర్భంగా ఏపీఎన్జీఓ అసోసియేషన్ గుంటూరు జిల్లా నాయకులు ఆదివారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డిని, జాయింట్ కలెక్టర్ రాజకుమారిని, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావును, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, డీఈఓ శైలజ, డీపీఓ కేశవ రెడ్డి, డీఎంహెచ్ఓ సుమయ ఖాన్‌ను, ఇంచార్జ్ ఆర్‌డీ మెడికల్ యాస్మిన్‌లను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నతాధికారులను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తామని జిల్లా ట్రెజరీ డీడీ బి.రాజగోపాల రావు తెలిపారు. ట్రెజరీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జిల్లా ట్రెజరీ డీడీని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డి.డి. మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి నెలల్లో జీవన ధ్రువీకరణ పత్రాలను సమర్పించటకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. జిల్లా ట్రెజరీ, ఉప ఖజానాలలో ఏర్పాట్లను చేశామని అదే విధంగా అనారోగ్యంతో రాలేనివారు మంచానికి పరిమితమైన వారు సంబందిత అధికారులకూ తెలియజేసిన ట్రెజరీ సిబ్బంది వచ్చి జీవన ప్రమాణ పత్రాలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా నాయకులు ఏ.సుబ్బారావు, నాగేశ్వరరావు , సాయిబాబు ట్రెజరీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ నాయకులు జి.సైదులు, మురళీ, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

అందరూ సంతోషంగా ఉండాలి: శ్రీదేవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాడికొండ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని అధికారులు, పార్టీ నేతలు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ 2023వ సంవత్సరం అద్భుతంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఈ సంవత్సరమంతా నూతన ఆశలు, సంతోషం, విజయం లభించాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

నోట్: ఈ వార్తకు యాడ్ ఆబ్లిగేషన్ ఉంది

ఘనంగా 'మానవత సేవా సంస్థ' సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆర్టీఓ కార్యాలయం సమీపంలోని దాక్షిణ్య సంస్థలో అధ్యక్షులు నల్లమోతు రామారావు అధ్యక్షతన ఆదివారం ఉదయం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ గుంటూరు శాఖ వార్షిక సర్వసభ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి దాక్షిణ్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టీవీ రావు, మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ నూతలపాటి అరవింద్, మానవత ముఖ్య సలహాదారులు యార్లగడ్డ చౌదరి, ఏఎన్ఆర్ కాలేజీ (గుడివాడ)రిటైర్డ్ ప్రిన్సిపల్ పావులూరి శ్రీనివాసరావు, ప్రముఖ రక్తదాన అవార్డ్స్ గ్రహీత ఉమా మహేశ్వరరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత చైర్మన్ పావులూరి రమేష్, సెక్రటరీ వై.రమణబాబులు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ తాము కూడా మానవతా సంస్థ సేవా కార్యక్రమాలలో భాగస్వాములవుతారన్నారు. తన నెలసరి ఆదాయంలో నుంచి 2శాతం మానవత సంస్థకు సేవా కార్యక్రమాలు నిమిత్తం విరాళంగా ఇవ్వనున్నట్లు రిటైర్డ్ సీసీఐ అధికారి వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. దాక్షిణ్య స్కూల్‌లో మానసిక వైకల్యంతో బాధపడే పిల్లలకు వలేటి నాగేశ్వరరావు, ఉమా మహేశ్వర రావు సౌజన్యంతో మానవత సంస్థ ద్వారా యూనిఫాం బట్టలు పంపిణీ చేశారు. తొలుత ఈ సమావేశంలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మానవత సంస్థ కార్యవర్గం మరియు సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జీ వారి కోర్టు

Creditor I P : 55/2021

బిట్వీన్ :

గుండాల లక్ష్మి - పిటీషనర్

వర్సెస్

మహంకాళి రాజేశ్వరి R1 W/o. ఏసుదాసు R/o. D.No:7-139 వీరమ్మ బావి దగ్గర గురజాల గ్రామం గురజాల మండలం - రెస్పాండెంట్

పై నెంబర్ ఐపీ పిటీషన్‌లో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్‌నకు (R1) నోటీసులు ఆర్డర్ వేసి ఉన్నారు. సదరు వాయిదా **06-01-2023** తేది అయి ఉన్నది. సదరు వాయిదా రోజు **ఉదయం 10.30ని॥లకు** స్వయంగా కానీ లేక లాయర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకొనవలసి వున్నది. లేని యెడల మీ వరోక్షమందు తీర్మానించబడును.

చీటిరాల కోటేశ్వరరావు
పిటీషనర్ తరపు, న్యాయవాది
గురజాల- 9912257456

లక్ష్యాలు సాధించే దిశగా కృషి చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : అనుకున్న లక్ష్యా లను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆదిలక్ష్మి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్యలు పూలమాలలు, దుశ్శాలువాలతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజే శారు. వినుకొండ రూరల్, టౌన్ పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అవ్వాతాతలకిచ్చిన వాగ్దానం నెరవేర్చిన సీఎం

విశాలాంధ్ర-దుర్గి : పెన్షన్ రూ.2500 నుంచి రూ.2750లకు పెంచి అవ్వా తాతలకు ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చుకున్నారని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్యలు అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో ఆదివారం సామాజిక భద్రతా పెన్షన్లకు పెంచిన నగదును లబ్ధిదారులకు నగదు, ప్రభుత్వం పంపిన కరపత్రాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

గ్రామస్తులు చర్చి నిర్మించుకోవడం హర్షణీయం

విశాలాంధ్ర-బొల్లాపల్లి : కనుమలచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చి ప్రారంభోత్సవంలో బొల్లా పల్లి మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృప అందరిపై ఉండాలని ఆశించారు. దేవుని దయతో రాష్ట్రం సుపరిపాలన, పాడిపంటలతో సుభిక్షంగా ఉందన్నారు. గ్రామస్తులు కలసి పట్టుదలతో చర్చి నిర్మించుకోవటం హర్షణీయమన్నారు. గ్రామాల్లో ప్రజలంతా ఉమ్మడిగా కలసి ఉండి.. అభివృద్ధిని సాధించుకోవాలని సూచించారు. వైస్ ప్రెసిడెంట్ పల్లె శామ్యూల్, కందుకూరి ఆంధ్రి, కాల్వ ఎలిసా, కందుకూరి చిన్న వెంకులు, వర్ల కోటయ్య, కందుకూరు యోబు, శ్యాం పృధ్వి, వలంటీర్లు కాకాని పుల్లయ్య, విజయ్ కుమార్, మాధవ్, చంద్రరావు, పాస్టర్ దాసు, చిన్న ఏలియా, జైరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు జీవీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు మక్కెన మల్లికార్జున రావు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. వినుకొండ పట్టణం కొత్తపేటలో ఉన్న ఆయన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును మల్లికార్జునరావు తమ ఆత్మీయులతో కలిసి కట్ చేశారు. నియోజకవర్గ ప్రజలు సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చదలవాడ అరవిందబాబుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నరసరావుపేట : నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తలు, నేతలు తరలివచ్చి డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చదలవాడ అందరినీ పేరు పేరునా పలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విందు భోజనాలు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, పంగులూరి ఆంజనేయ చౌదరి, పూదోట సునీల్, కడియాల రమేష్, బండరుపల్లి విశేశ్వరావు పాల్గొన్నారు.

పేదలకు సామాజిక పెన్షన్లు ఓ వరం: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకాన్ని రూ.2500 నుంచి రూ.2750 పెంచి అర్హులైన పేదలకు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న వరమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. నూతన సంవత్సరం 2013 జనవరి 1న కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 8,818 పెన్షన్లను ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలు నాయక్ నూతన పెన్షన్‌దారులను కలెక్టర్‌కు పరిచయం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య ఆర్థిక ప్రయోజనాలు పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అంతకుముందు జిల్లా డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్ జిల్లా కలెక్టర్ శివ శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకంలను కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా శాఖల జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ కృషి

విశాలాంధ్ర-అమరావతి : ఆటో కార్మికుల ఐక్యత కోసం నిరంతరం పరితపిస్తూ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించే ఏకైక సంస్థ ఏఐటీయూసీ అని అమరావతి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బైరాపట్నం రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలో నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని అమరావతి ఆటో డ్రైవర్ వర్కర్స్ యూనియన్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ఆటో కార్మికులపై కేసులు పెడుతున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆటో కార్మికుల సమైక్య ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ అధ్యక్షులు రవికోటి కోటి లింగం, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, దూదేకుల కాశయ్య, బి.వెంకటరావు, దానియేలు శంకర్, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలి

విశాలాంధ్ర-అమరావతి : కష్టసుఖాలలో ఆనందాన్ని వినోదాన్ని అందించడంలో శాస్త్రబద్ధమైన సాంస్కృతిక సంప్రదాయ కళలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న కళాకారుడు నేటి సమాజంలో అర్థాకతో అలమటిస్తున్నాడని శ్రీ సాయి నటరాజ నాట్యమండలి వ్యవస్థాపక కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం అమరావతిలో జరిగిన సమావేశానికి శ్రీ సాయి నటరాజ నాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు పొదిలి మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మానవజీవితాన్ని అద్దంపట్టే విధంగా కళాకారులు ప్రదర్శననిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ సమాజానికి వెలుగు చూపుతూ తాను చీకట్లో అలమటిస్తున్నాడని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేలు పెన్షన్ రూ.5 వేలు చేసి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అర్హత కలిగిన పౌరాణిక జానపద సాంఘిక కళాకారులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులతో పాటు అర్హత కలిగిన కళాకారులకు నూతన పెన్షన్ మంజూరు చేయాలని రామకృష్ణ కోరారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు జాస్తి సత్యమూర్తి, ఉపాధ్యక్షులు చిక్కాల ఉదయ శేఖర్, బత్తినేని రామయ్య, సహాయ కార్యదర్శి దనేకుల పూర్ణచంద్రరావు, జి.రాజు, ఎస్‌కే భాష ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం చేతికి ఆభరణం లాంటిది

విశాలాంధ్ర-ఈపూరు : పుస్తకం చేతికి ఆభరణం లాంటిదని, పుస్తకం ద్వారా విజ్ఞానం వస్తుందని గ్రంథాలయ అధికారిణి ఎస్.నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఉన్న గ్రంథాలయానికి గ్రామానికి చెందిన దేవా బత్తుల నరసింహారావు రూ.10 వేల విలువచేసే పోటీ పరీక్షల పుస్తకాలను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయపడాలన్న దృక్పథంతో ఈ పుస్తకాలు లైబ్రరీకి అందజేశామని, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా పోటీ పరీక్షల ప్రిపరేషన్‌కి దోహదపడతాయన్నారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ గ్రంథాలయం సేవలను వినియోగించుకుంటే బాలబాలికలు ప్రయోజకులు అవుతారని, గ్రంథాలయాల అభివృద్ధికి గ్రామ యువత విశేష కృషి చేస్తుందని ఇది శుభపరిణామమని అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు ఊట్ల రామారావు మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామాల్లో చదువుకోవడానికి పుస్తకాలు, దినపత్రికలు దొరికేవి కాదని కానీ నేడు ప్రజల చెంతకు వచ్చాయని వాటి సేవలను ప్రజలు, విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం విద్యార్థులకు విజ్ఞా నాన్ని పెంపొందించే గ్రంథాలయాలు అందుబాటులోకి రావడంతో వారు తమ మేధస్సుకు పదును పెట్టి మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. తాను కూడా కూలీనాలీ చేసుకుని జీవించిన పరిస్థితులు ఉన్నాయంటూ అయన గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వంగవోలు అమర్నాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పోరాటంలో సీపీఐ కీలకం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యవంతుల్ని చేసి వారి సమస్యల సాధన కోసం పోరాడుతుందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ అన్నారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ పూర్తిస్థాయిలో విస్తరిం చేందుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మెప్మా ఆర్పీల సంఘం, వేలూరు సీపీఐ నాయకులు కార్యదర్శి సుబ్బాయమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు నాయుడు శివకుమార్, సురభి రాజు, బొంతా పెద్ద రమణయ్య, బొంతా కోటి, యోగయ్య, చెంచయ్య, మేరీ, వేలూరు సీపీఐ లెనిన్ యూనిట్ శాఖ కార్యదర్శి బొంతా భగత్ సింగ్ పాల్గొన్నారు.

పింఛన్ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: కొత్త సంవత్సరంతో పాటే రాష్ట్రంలో పింఛన్ వారోత్సవాలు మొదలయ్యాయి. ఆదివారం వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ నందు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగ కొనసాగుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రతి నెలా రూ.2,500 చొప్పున అందుకుంటున్న పింఛను డబ్బులు ఆదివారం నుంచి ప్రతి నెలా రూ.2,750 చొప్పున అందుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,31,989 మందికి జగన్ ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందని తెలిపారు. చంద్రబాబు హయాంలో రూ.1,000 ఉన్న పింఛన్‌ను జగన్ మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టగానే విడతలవారీగా పెంచుకుంటూ వచ్చారని తెలిపారు.

కెనాల్స్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సత్తెనపల్లి పట్టణంలో ఎన్ఎస్‌పీ కెనాల్స్ కార్యాలయం సమావేశ మందిరం హాల్లో ఏపీఎన్జీఓ అసోసియేషన్ సత్తెనపల్లి పాత తాలూకా ప్రధాన కార్యదర్శి కె.నరసింహారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ రైట్ కెనాల్ కాలువపై ఖాళీగా ఉన్న మెయింటెనెన్స్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని ఉద్యోగస్తుల జీపీఎఫ్ కోసం అర్జీలు పెట్టుకున్న వారి అకౌంట్‌లో వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ కెనాల్స్ సత్తెనపల్లి డివిజన్ కార్యాలయం మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.వేణు గోపాల్, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం.సుభాని, ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పి.యిర్మియా, సత్తెనపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డీఆర్ మస్తాన్, ఈసీ రెడ్డి అంజిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు జగన్నాథం, జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా కోశాధికారి గందు శ్రీనివాసరావు, పట్టణ నాయకులు కె.హనుమంతరావు, యూనియన్ సీనియర్ నాయకులు కె.వెంకటేశ్వర్లు, యువజన సంఘ నాయకులు కంబాల ఆనంద్, లస్కర్ వర్క్ ఇన్‌స్పెక్టర్, ఎన్ఎస్ కెనాల్స్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ అండ్ కెనాల్స్ యూనియన్‌లో పలువురు చేరిక: పీడబ్ల్యూడీ వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్‌లోకి స్టేట్ కెనాల్స్ యూనియన్ నుంచి వర్క్ ఇన్‌స్పెక్టర్ కట్ట శంకర్రావు, షేక్ జానీ, లస్కర్లు పాటిబండ్ల వీరబాబు, పేరేచర్ల సాంబశివరావు, ఆఫీస్ స్లీపర్ వాటర్ బాయ్ శ్రీనివాసరావు (కంకణపల్లి), ఏఐటీయూసీ సత్తెనపల్లి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు, న్యాయవాది ఎన్.వేణుగోపాల్ ఆధ్వర్యంలో పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ అండ్ కెనాల్ వర్కర్స్ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ ఏఐటీయూసీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-ఈపూరు : రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని సత్యనారాయణపురం సమీపంలో జరిగింది. అగ్ని గుండాల గ్రామానికి చెందిన ప్రసాద్ రావు, సంగీతరావులు ద్విచక్ర వాహనంపై వినుకొండ నుంచి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని కారు ఈపూరు నుంచి వినుకొండ వస్తుండగా మార్గమధ్యలో సత్యనారాయణపురం గ్రామ సమీపంలో ఢీ కొట్టి వెళ్ళి పోయిందని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంలో ప్రసాదరావు, సంగీతరావు కాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-నరసరావుపేట : స్థానిక సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రానున్న కాలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, కార్మిక సంఘ నాయకులు పాటుపడాలని కోరారు. సీపీఐ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియూసీ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, రాష్ట్ర నాయకురాలు హెల్డా, విజయ్ కుమారి, నాగరాజు, కాస సురేష్, కృష్ణ, సూరి, ఏసు, వెంకటేశ్వర్లు, వీం బాబు, వివిధ కార్మిక సంఘ నాయకులు ఆర్టీసీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని కారంపూడి రోడ్‌లో గల బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా దేవుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

రొంపిచర్ల: మండలంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో గ్రామాలలో మహిళలు తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాలలో వైసిపి, టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్లు ఆకట్టుకున్నాయి. మండలంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు నరసరావుపేటకు వెళ్లారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు.

దుర్గి: మండల ప్రజలు 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉత్సాహంగా నూతన సంవత్సర పండుగను జరుపుకున్నారు. దూరంగా ఉన్న బంధుమిత్రులు, స్నేహితులకు చరవాణీల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు మాచర్ల వెళ్ళి ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెలి వెంకట్రామిరెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని మండలంలోని చర్చిలో అర్ధరాత్రి ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యేను కలిగిన వారిలో ఎంపీపీ శంకర్, సర్పంచ్‌లు టి.నాగేశ్వరరావు, గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి, మమ్ము శివరామకృష్ణ, చాట్ల శాంతరమేష్, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య తదితర నాయకులు ఉన్నారు.

చిలకలూరిపేట : నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. శనివారం అర్ధరాత్రి నుంచి వివిధ పార్టీల నివాసాల వద్ద సందడి కనిపించింది. అభిమానులు భారీ కేక్‌లు తెచ్చి కట్ చేయించారు. బాణా సంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పురుషోత్తమపట్నం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని అభిమానులు, పార్టీ నాయకులు తెచ్చిన కేక్‌లను కట్ చేశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ గుంటూరు, కృష్ణ, ఎన్‌టీఆర్ జిల్లాల కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా నివాసాల వద్ద అభిమానులు సందడి చేశారు.

నరసరావుపేట : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ కుటుంబ సభ్యులు, అధికారులు, నాయకులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023లో నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కృషి చేస్తానన్నారు. ఒకటో తేదీ నుంచి పింఛన్లు ఆగిపోతున్నాయని విపక్షాలు చేసిన ఆరోపణలలో నిజం లేదన్నారు.

వినుకొండ: నూతన సంవత్సరంలో అందరికి శుభాలు కలగాలని వినుకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుల జి.వి.ఆంజనేయులు ఆకాంక్షించారు. కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులతో కలిసి కట్ చేశారు. వేల మందికి పైగా అభిమానులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కేసన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : అలుపెరుగని ఉద్యమకారుడు కేసన శంకరరావుకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వేలాదిగా బీసీ సంఘ నాయకులు, ప్రజలు తరలివచ్చి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఎక్కడో మారుమూల గ్రామంలోని బొర్రావారి పాలెంలో జన్మించిన శంకరరావు అనేక ఉద్యమాలను, పోరాటాలను చేసి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి బీసీల సంక్షేమమే ధ్యేయంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఎన్నో ఉద్యమాలను చేసి బీసీల పక్షపాతిగా నిలిచారు. ఆదివారం మండలంలోని బొర్రావారిపాలెంలోని కేసన శంకరరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్స రంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అయన ఆకాంక్షించారు. అనంతరం కేసన శంకరరావు దంపతులను బీసీ సంఘ నాయకులు గజమాలలతో సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాది కేసన రామస్వామి, కాగితాల సుబ్బారావు, కొపనాతి నాగబాబు, జగదీష్, సోమేష్, కేసన సోమయ్య పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నూతన సంవత్సర కానుకగా రూ.250 పెంచుతూ ఇస్తున్న పెన్షన్ నగదును శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు 23వ వార్డు కౌన్సిలర్ మార్కెట్ నన్నేసా ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది పింఛను రూ. 2750 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచుతూ అవ్వ,తాతలకు అందజేయడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న నడవలేని స్థితిలో ఉన్న వారికి, ప్రభుత్వ వైద్యశాలలకు 78 వీల్ చైర్స్‌ను పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శివ శంకర్ లోతేటి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజున సేవా కార్యక్రమంతో మొదలుపెట్టడం శుభసూచికమని సంవత్సరం అంతా ఇదే ఉత్సాహంతో పనిచేస్తే మన జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, రెడ్ క్రాస్ గుంటూరు జిల్లా వైస్ చైర్మన్ రామచంద్ర రాజు, రోటరీ 3150 గవర్నర్ రాజశేఖర్ రెడ్డి, డీసీహెచ్ఎస్ రంగారావు, డీఎంహెచ్ఓ శోభారాణి, ఎన్సీడీ ఆఫీసర్ హనుమకుమార్, బత్తుల మురళి, కేఎంఎస్‌వీ శ్రీనివాసగుప్త, డాక్టర్ సృజనా పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా నిజాయితీగా విధులు నిర్వహించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో మంచి జరిగి, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలో నేరనియంత్రణ, రోడ్డుప్రమాదాల అదుపుదల, ప్రజలకు శాంతిభద్రతలు అందించే విషయంలో గత సంవత్సరంతో పోలిస్తే మంచి పురోగతి సాధించామన్నారు. పోలీస్ ఉద్యోగం క్లిష్టమైన ఉద్యోగమని ఏ సమస్య తలెత్తిన దానిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో ప్రతి విషయాన్ని తరవుగా పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలని ఏదైనా సమస్య తలెత్తితే దానిని ఆదిలోనే పరిష్కరించాలని తెలిపారు. అలసత్వం చేస్తే అదే సమస్యలే పెరిగి శాంతిభద్రతలను ప్రభావితం చేసే సమస్యలుగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పలు తీవ్రమైన నేరాలు చేసిన నేరస్తులకు జైలు శిక్షలు పడేవిధంగా అధికారులు కృషి చేశారని, రాష్ట్రం మొత్తంలో జిల్లాలోనే అధికంగా జైలు శిక్షలు విధించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ఆరు నెలలలో సుమారు 40 శాతం రోడ్డు ప్రమాదాల వలన సంభవించే మరణాలను తగ్గించగలిగామని జిల్లా పోలీస్ అధికారులు చేసిన విశేష కృషి వలనే ఇది సాధ్యమైందని అన్నారు. నాటు సారాపై సమిష్టి కృషితో ఉక్కుపాదం మోపి నిర్మూలించగలిగామన్నారు. ఏడాది గంజాయి ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కు పాదంతో అణిచి వేయాలని, స్కూల్ విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి.లక్ష్మయ్య , బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు ఎ.శ్రీనివాసరావు, పి. శ్రీకాంత్, టి. మురళీకృష్ణ, ఏ ఆర్ డి.ఎస్.పి ప్రేమ్ కుమార్, డీపీఓ ఏ.ఓ వై.శివప్రసాద్ రావు, డి.ఎస్.బి సీఐ ఎ. శ్రీనివాస్, సిసిఎస్ సీఐ ఏమ్.మురళి కృష్ణ, జిల్లాలోని అన్ని సర్కిల్ సిఐలు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందబాబుకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలను, పండ్లు అందజేసి శాలువాలు పూలమాలలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, ఆదిన బసవపున్నయ్య, సుధీం, కటకం కుమారస్వామి, పి.పున్నారావు, అడియ్య పాల్గొన్నారు.

వాసవీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : స్థానిక వాసవిక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం భట్టిప్రోలులోని రమాగుప్త కళ్యాణ మండపం నందు వాసవి గవర్నర్ గోనుగుంట్ల జయంతి కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంబూరు నాగభూషణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, అన్నవరపు సందయ్య, కొణిజేటి సుధీర్, సిహెచ్. వెంకట ఉమామహేశ్వరరావు, తూనుగుంట్ల సాయిబాబా, తూనుగుంట్ల శ్రీధర్, బూర్లె రాంప్రసాద్, చుంటూరు రామమోహనరావు, కూరాళ్ళ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరేశ్వర స్వామి దేవస్థాన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలో వెలసిన అమరేశ్వరస్వామి దేవస్థానం రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయ పండితులు, అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు నంబూరు శంకరరావు దంపతులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అమరేశ్వరుని దయతో నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - బాపట్ల : నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పని చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను జిల్లా అధికారులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లాలో అన్ని శాఖలను సమిష్టిగా పనిచేసి ప్రగతి పథంలో నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు, వ్యవసాయశాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్థక శాఖ జె.డి హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ విలీమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి, డి.సి. ఓ రామారావు, జిల్లా పంచాయతీ అధికారి రమేష్,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

రైతు బొమ్మ చిత్రీకరించిన ఆర్టిస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ పట్టణానికి చెందిన సీనియర్ ఆర్టిస్టు బి.ప్రసాద్‌రావు 'కష్టజీవి కర్షకుడు" రైతు బొమ్మను చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకృతి సహకరించి అన్ని విధాల రైతులకు కలిసి రావాలని, దేశానికి రైతే వెన్నుముక అని అటువంటి రైతు బాగుంటే మనము మన దేశం కళకళలాడుతూ ఉంటామని అన్నారు. ఈ సంవత్సరం రైతులకు బాగుంటుందని ఆశాభావంతో సంక్రాంతి పండగ కూడా స్వాగతం పలుకుతూ ప్రతి పండగ యొక్క విశిష్టత తెలియజేస్తూ బొమ్మలు వేయుట అలవాటు మారిందన్నారు. ఈ క్రమంలో రైతు నాగలితో ఉన్న బొమ్మను చిత్రీకరించానని, అందరూ ఆస్వాదిస్తారని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

పింఛన్ల పెంపు ఘనత వైసీపీ ప్రభుత్వానిదే: మంత్రి

విశాలాంధ్ర-కొల్లూరు : అరకొర ఫించన్లతో సతమతమవుతున్న లబ్ధిదారులను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఇచ్చిన హామీ మేరకు ఫించన్లను పెంచుతూ, నూతన ఫించన్లు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం కొల్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఫించన్లు, పెంపుదల చేసిన పెన్షన్ల నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కొల్లూరు మండలంలో నూతనంగా మంజూరైన 270 మందికి ఫించన్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ మోహన్‌రావు, ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాలరాంబాబు, ఎంపీడీఓ ఐ.సత్యనారాయణ రావు, ఈఓ బి.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : కొత్తగా పెంచిన పెన్షన్లు పంపిణీ వేగవంతం చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. చీరాల మున్సిపాలిటీలోని 2వ వార్డులో ఆదివారం జనవరి నుంచి పెంచిన ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా పెంచిన పెన్షన్లు పంపిణీ వారోత్సవాలు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లాలో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, తహశీల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొడుకులా మారిన సీఎం జగన్

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్రంలో కోట్లాది కుటుంబాలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్ద కొడుకులా మారారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో పెంచిన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు పెద్దిదిక్కుగా మారిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతి నెలా పెన్షన్ల రూపంలో ఆర్థికంగా అండగా నిలుస్తున్నారన్నారు. గత పాలకులు నామమాత్రంగా పెన్షన్ పంపిణీ చేస్తే.. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తోందన్నారు. టీడీపీ పాలనలో పెదకూరపాడు నియోజకవర్గంలో కేవలం 29,910 మందికి రూ.1000 చొప్పున పెన్షన్ ఇచ్చారని.. కానీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్ రూ.2 వేలు చేయడంతో పాటు 38,344 మందికి పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అర్హత ఉండి తమకు పెన్షన్ రావడం లేదని.. టీడీపీ నేతలు ఎవరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి ప్రజాశీర్వాదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.